**అమెరికా తెలుగు సంఘం, అమృత్‌కిరణ్ సంయుక్తంగా నిర్వహించిన కథలపోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ**

# కాల్చుకోకు జీవితాన్ని

కొరుకొండ సత్యానంద్

## ఏ దిహేను పదహారేళ్ళ క్రితం...

**తేదీ, సమయం, ఎవరితోనో గుర్తులేదు గానీ, మొదటి సిగరెట్టు కాల్చేను. ఎవరో ఆఫర్ చేస్తే కాల్చేను. మొదటిసారే పీల్చేసరికి పొగంతా లోపలకు వెళ్ళిపోయి దగ్గు, కళ్ళవెంట నీళ్ళు. గందరగోళం అయిపోయింది.**



"ఫస్ట్ టైమ్ కదా. అలాగే ఉంటుంది. ఫర్వాలేదు. కాల్చు."

పారేయాలనుకున్న నేను ఆ మాటలకు పారేస్తే బాగుండదని పారేయలేదు. అలా అప్పుడప్పుడూ ఎప్పుడూ కాల్చాలని కాల్చలేదు. కొనుక్కొనీ కాల్చలేదు. కంపెనీకి అదీ ఎవరైనా ఇస్తే లెక్కపెట్టుకోలేదు గానీ అలా చాలా కాల్చేను.

ఒకరోజు ఒంటరిగా ఉన్నాను. ఏమీ తోచలేదు. ఏదో కొనుక్కొని తిన్నాను. సోడా త్రాగేను. అప్పుడే ఒకాయన వచ్చి సిగరెట్టు కొన్నాడు. అంతవరకూ సిగరెట్టు గొడవే లేదు నాకు. అప్పుడే గుర్తొచ్చింది. నాకూ ఒకటిమ్మన్నాను. అంటించాను. నడవడం మొదలు పెట్టాను.

సిగరెట్టు కాలుస్తూ, అంతకుముందు ఒంటరిగా నడవడం బోరుకొట్టేది. ఇప్పుడలా అన్పించలేదు. మిత్రుడితో కలిసి నడుస్తున్నట్లుంది. మొదటిసారి కొనుక్కొని కాల్చింది అప్పుడే. సిగరెట్టుని ఒంటరినేస్తంతో పోల్చుకున్నదీ అప్పుడే.

తోచనప్పుడు సిగరెట్టు మిత్రులతో మాట్లాడుతున్నప్పుడు సిగరెట్టు. టీ త్రాగాక, కాస్త పని చేసాక, భోజనం చేశాక... పెన్ను లేకపోతే రాయలేనట్టు, రబ్బరు లేకపోతే చెరపలేనట్టు, స్కేలు లేకపోతే గీతలు గీయలేనట్టు... సిగరెట్టు లేకపోతే కాలం గడవనట్టు, ఆఫీసు పని చేయలేనట్టు అయింది. క్రమక్రమంగా.

సంవత్సరాలు గడుస్తున్నాయి.

ఉదయం ఒకటీ, సాయంత్రం ఒకటీ. సిగరెట్లు నుండి పెక్కెట్లకు ఎదిగిపోయాను.

ఈ మధ్య కాలంలో నాకో బాధ పట్టుకుంది. చాలా మందికి ఎదుటివారిని పరిశీలించి విమర్శించడం తప్ప మరింకే పనీ ఉండదు కాబోలు. ప్రతివాళ్ళకీ నా సిగరెట్టు గొడవే.

"సిగరెట్లన్ని కాల్చుగూడదోయ్" ఆఫీసులో ఎదురు సీటాయన అన్నాడు. నాకు ఒళ్ళు మండింది. అలా అన్నందుకే కాదు. తను నస్యం పీలుస్తూ అన్నందుకు.

"నస్యం కూడా డబ్బాలు డబ్బాలు పీల్చేయ

గూడదండీ. తలకి పట్టేస్తుంది. తుఫాను సమయంలో ఆకాశంలాగా అయిపోతుంది మెదడు. పిచ్చెక్కిపోవడమో కోమాలోకి వెళ్ళిపోవడమో జరుగుతుంది."

రెండు పదాల అతని మాటకు పదహారు పదాల నా జవాబుకి అప్పుడే నస్యం పీల్చేడేమో తుమ్ములొచ్చేసేయ్. అతనికి నస్యం అలవాటే కదా, తుమ్ములు రావడం ఏమిటీ అని తర్కించకండి.

"సిగరెట్లు తగ్గించవోయ్ మూర్తి" ఓ పెళ్ళిలో బంధువొకాయన నేను మంచి మూడ్‌లో ఉండగా అన్నాడు.

కోపం నషాళానికంటే సమయంలో నాకంటికి అతని జేబులో 'గుట్కా' కన్పించింది.

"మీ జేబులో ఉన్న పాట్లాంకన్నా సిగరెట్ నయమేనండి. అది మృదువైన గొంతుపొరల్ని చిద్రం చేస్తుంది. నరాల మీద ప్రభావాన్ని చూపిస్తుంది. పళ్ళు పాడవవుతాయి. చివరికి జున్నుని కూడా నమల్లేరు. నోటకి రుచీపచీ తెలీదు. ఆవకాయకూడా ఆముదంలాగే ఉంటుంది. బిర్యానీ కూడా బీరకాయలాగే అన్పిస్తుంది."

అతనికి గుట్కా గొంతుకడ్డం పడి చాలాసేపు దగ్గేడు.

ఓ రోజు ఫ్రెండొకడు కన్పించేడు అప్పుడు నేను పాన్ షాపులో సిగరెట్ ప్యాకెట్ కొనుక్కుంటున్నాను.

వాడికీ ఏదో కావాలన్నట్లు జేబులో చేయి పెడుతున్నాడు. ఏం కావాలో చెప్పు తీసుకుంటానన్నాడు.

ఏదో కిళ్ళీ పేరు చెప్పేడు. వాడి కిళ్ళీకి, నా సిగరెట్ ప్యాకెట్‌కీ నేనే డబ్బులిచ్చాను. వాడా కిళ్ళీ వేసుకున్నాడు. ఒక నిముషం నమిలాడు.

రోడ్డుమీద ఎర్రగా ఉమ్మి అప్పుడడిగాడు "రోజుకి ఎన్ని సిగరెట్లు కాలుస్తావు?" అని.

"ఏం... అలా అడుగుతున్నావేం?" కళ్ళు చికిలిస్తూ అడిగేను.

"ఏమీ లేదు. సిగరెట్టు ఆరోగ్యానికి మంచిది కాదు కదా అని."

"కిళ్ళీ ఆరోగ్యమా?"

"అనారోగ్యం కాదు కదా?"

"అనారోగ్యం కాకపోవడానికి నువ్వు తినేవి ఆకు, వక్క, సున్నం కిళ్ళీ కాదుగా. జర్దా, రత్నా, పండా సుబుద్ధీ, కారా కిళ్ళీలు కదా. అవి ఆరోగ్యమైనవా. పళ్ళు గారపట్టి, చిగుళ్ళు పుళ్ళుబట్టి కాన్సర్‌కి దారితీయదా..."

నా రిటార్ట్‌కి రియలైజై ఉంటాడు. మరింక ఆ టాపిక్ మాట్లాడలేదు.

మరోసారి మరో ఆసామీ నా సిగరెట్టు ఊసెత్తాడు. నేను ఏమైనా అనడానికి అతనికి ఎటువంటి చెడు అలవాట్లూ లేవు. కనీసం వక్కపొడి కూడా వేసుకోడు. అంతమాత్రన ఊరుకొనే రకం కాదుగా నేను. సిగరెట్టు దమ్ము గట్టిగా లాగేను. తలలో మెరుపు మెరవకుండా ఉంటుందా?

"నిన్న పేపరు చూశావా? నూట పదకొండేళ్ళ అమెరికా మహిళ. ఆమెతో ఇంటర్వ్యూ చదివావా. ఆమె ఆరోగ్య రహస్యం ఏమిటన్న ప్రశ్నకి ఆమె ఏం జవాబు చెప్పిందో తెలుసా? రోజూ తను త్రాగే ఆరుపెగ్గుల బ్రాందీ, కాల్చే పాతిక సిగరెట్లేనని నవ్వుతూ సమాధానం చెప్పింది. దాన్నిబట్టి నీకేం అర్థమవుతుంది. మొన్నటికి మొన్న నిండా నలభైకూడా లేని చక్రవర్తిపైకి పోయాడు. అసలు అతనికి ఏ దురలవాటైనా ఉందా? కనీసం అన్నింట్లో తల దూర్చే నీకున్న అలవాటు కూడా లేదతనికి ఇప్పుడేమంటావ్. సిగరెట్టు వల్లే అనర్థాలు జరిగితే ఇన్ని కోట్లమంది నీకన్నా తెలివితక్కువ వారంటావా?"

దూసిన నా మాటల చురకత్తుల ధాటికి ఆగగలిగే శక్తిని కోల్పోయి పారిపోయాడు. నాకు తెలుసు నా సిగరెట్ ఊసెత్తిన వాళ్ళని అంతగా చీల్చి చెండాడాల్సిన పని లేదని. అయితే అలా చేస్తేగానీ నేను సంతృప్తి పడలేకపోతున్నాను.

అలా కాలక్రమేణా సిగరెట్టు గురించి కొందరికి దూరమయ్యేను. నోటికొచ్చినట్లు మాట్లాడతానని పేరు పొందాను. నాకంటూ స్నేహితులెవరైనా ఉంటే అందులో సిగరెట్ కాల్చనివాళ్ళు ఒకటీ అరా మాత్రమే. వాళ్ళుకూడా నా సిగరెట్టుని అంతగా పట్టించుకోని వాళ్ళే.

సిగరెట్టు వలన నేనూ అప్పుడప్పుడూ కొన్ని కోల్పోయాను. రైళ్ళు, బస్సులు మిస్సయ్యాను. రూపాయి వగ్గర పది ఖర్చుపెట్టేను. సిగరెట్టుంటే అగ్గిపెట్టె లేనప్పుడూ. అగ్గిపెట్టె ఉండీ సిగరెట్ లేనప్పుడూ... కొట్టుమిట్టాడి పోయాను. తోటివారితో వాదనలకు దిగేను. అనవసరంగా మాటలు పెంచుకున్నాను.

ఇంట్లోకూడా కొన్ని ఇబ్బందులు వచ్చేవి. సిగరెట్టు అంటించిన ప్రతీసారీ శ్రీమతి నొసలు చిట్లించేది. పిల్లల ఎదురుగా కాల్చడానికి డెలికసీగా ఉండేది. వాళ్ళ ఆలోచనలు ఎలా ఉంటాయో అని ఆలోచిస్తే గిల్టీగా ఉండేది.

ఎప్పుడైనా అమ్మానాన్నా ఇంటికొస్తే వాళ్ళకి తెలియకుండా కాల్చడం ఇబ్బందే అయ్యేది. కాల్చడం మానేసి ఉండడం కూడా బాధగానే ఉండేది.

చీకటైనా, వర్షమైనా ఎలాగోలా బయటికెళ్ళి కాల్చడం నిజానికి శ్రమతో కూడుకున్న విషయమే అయ్యేది. ఏమైతేనేం... సంతోషాన్నైనా, విచారాన్నైనా సిగరెట్ అదుచేసే స్థితికి చేరుకున్నాను.

ముక్కూ ముఖం తెలియని వాళ్ళుకూడా బస్సుల్లో రైళ్ళల్లో ముఖం మీదే చెప్పేసే వారు సిగరెట్టు ఆర్పేయమని.

ఒకసారైతే ఆఫీసులో నా పక్క సీటాయన నా ముఖంమీదే అనేసాడు నిష్కర్షగా... "మీ ఆరోగ్యం పాడైతే మీకే నష్టం. కాని సిగరెట్టు వాసనవలన ప్రక్కవాళ్ళకి కూడా నష్టం. పుస్తకాల్లో ఆర్టికల్స్ చదవడం లేదా. దయచేసి రూములో కాల్చకండి. బయటకెళ్ళి కాల్చుకోండి."

## పరిచయం



క్రిందటేడు అమృత్‌కిరణ్ కథలపోటీ ప్రకటించినప్పుడు సరదాపడ్డాను. కొత్త పత్రిక్కి ఒక మంచి కథ పంపించాలనుకున్నాను. పంపించాను. ప్రథమ బహుమతి పొందాను.

ఈ ఏడు మళ్ళీ కథలపోటీ ప్రకటనను చూసి భయపడ్డాను. ఈ ఏడాదికాలంలో ఎంతో ఎత్తుకి ఎదిగిపోయిన పత్రిక్కి ఎలాంటి కథ పంపించాలా అన్న ఆలోచనలో పడ్డాను. ఒక క్షణంలో అయితే పంపించ గూడదనుకున్నాను. కానీ పంపకుండా ఉండలేకపోయాను. అయితే ఒకటికి పదిసార్లు ఆలోచనలను మార్చుకొని 'కాల్చుకోకు జీవితాన్ని' రాసి పంపించాను.

ద్వితీయ బహుమతిని పొందాను!

బహుమతుల వరుసలో అన్నయ్య శ్రీ చంద్రశేఖర్ అజాద్, తమ్ముడు ఎన్నే నాగేశ్వరరావు, మిత్రులు కొచ్చర్లకోటలు కనిపించడంలో నా పత్రికలో నావాళ్ళు నా సరసన అన్న భావం అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగించింది.

నన్నందుకు అర్హమైనవాడిగా భావించిన - అమెరికా తెలుగు సంఘం, అమృత్‌కిరణ్ సంపాదక వర్గానికి - పోటీ న్యాయనిర్ణేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. బహుమతిపొందిన సహరచయితలందరకూ అభినందనలు.

ఇప్పటివరకు దాదాపు 200 కథలు, అసంఖ్యాకంగా కార్టూన్లే (సత్యానంద్ పేరిట) రాశాను. పదికి పైనే బహుమతులు పొందాను. హిందీ, కన్నడం భాషల్లో కొన్ని కథలు అనువదింపబడినవి. 1994లో ఒక టివి ఎసిసోడ్‌కు కథ - మాటలు సమకూర్చాను.

-కోరుకొండ సత్యానంద్, 86-7-7, తిలక్‌రోడ్, రాజమండ్రి - 533 103.

ఆ మాటలకు నేను విలవిల్లాడిపోయాను. నక్షల్ల మిగతా వారందరూ నావైపు చూసే చూపుల్ని తట్టుకోలేక పోయాను. ఎదురు సీటాయన వంకరగా నవ్వేడు నస్యం పీలుస్తూ.

నా ముఖ కవళికలు నాకే జాలిగొలిపేలా అయిపోయాయి. అయినా సిగరెట్టు ఆర్పలేదు. వాదన ఎలా మొదటు పెట్టాలో తోచలేదు. అవమానభారంతో సీట్లోంచి లేచి బయటకు వెళ్ళిపోయాను.

అప్పుడే అనుకున్నాను - ఎలాగైనా సిగరెట్లు కాల్చడం మానేద్దామని కాదు, అలా అన్న ప్రక్కసీటతని మీద ఎలాగైనా పగ తీర్చుకోవాలి అని.

నా రక్త ప్రవాహంలో వేగం పెరిగింది. తొలిసారిగా అప్పుడే. అలాంటి ఫీలింగ్స్ నాకు అంతకు ముందెప్పుడూ కలగలేదు.

తల దిమ్మెక్కింది. కళ్ళు బైర్లు క్రమ్మినట్లయ్యింది. నుదురంతా స్వేదం. ఉద్వేగం అంటే అదేనేమో.

వెంటనే మరో సిగరెట్టు వెలిగించాను. నికోటిన్ అనండి. అది రక్తంలో కలవడమే కారణం అనండి. ఏదైనా - ఆ ఫీలింగ్ మరింకేదీ ఇవ్వదు. అది కారణం నేనెప్పుడూ సిగరెట్టు మానేద్దామని అనుకోకపోవడానికి.

సిగరెట్టు ప్రమేయం లేని ప్రస్తావన్నే ఇష్టపడ్డం అలవాటైంది. అయినా ఎలాగో ఆ ప్రస్తావన వచ్చేది. ఏ పత్రిక చూసినా, ఏ రోగం గురించిన వ్యాసం చదివినా. ప్రతీదానికీ సిగరెట్టే కారణం అన్నట్టు. లేకపోతే కొన్ని కారణాల్లో సిగరెట్టు ముఖ్యమైంది అన్నట్టు.

అలాంటప్పుడు నాకు విసుగొచ్చేది. ఎందుకో ఎవరి మీదో కోపం వచ్చేది. ఎప్పుడు ఎలా కోపం వచ్చినా రక్తచలనంలో మార్పొచ్చేది. తల తిరిగేది. ఒళ్ళు తిమ్మిర్లెక్కేది. శరీరం తేలిపోయినట్లయ్యేది.

శ్రీమతితో ఓసారి అదే చెప్పేను. 'డాక్టరు దగ్గరకు వెళ్ళండి' అంది. అంత అవసరం లేదన్నాను. కాస్త వాముప్పు, జీలకర్ర, ఉప్పు ఇమ్మన్నాను. ఓ నాలుగు రోజులు ఉదయాన్నే అలా తిన్నాను. తగ్గిపోయింది.

కాలం దొర్లుతోంది.

తల కొద్దిగా, గెడ్డం పూర్తిగా తెల్లబడింది. శరీరం నిగారింపు తగ్గింది. కళ్ళుజోడొచ్చింది. చిన్న చిన్న శారీరక బాధలు మొదలయ్యాయి. నొప్పులూ పీకుల్లాంటివి. ఒకరోజు దగ్గొచ్చింది. అలా అంతకుముందు కొన్ని సార్లొచ్చింది. ప్రతీసారిలాగే ఈసారీ తగ్గిపోతుందను కున్నాను. తగ్గలేదు. డాక్టర్ దగ్గరకు వెళ్ళాను. స్పెషలిస్టు దగ్గరకు కాదు. ఫిజీషియన్ దగ్గరకు. ఏవో మందులిచ్చాడు. వారినికి దగ్గింది దగ్గు.

మరోవారంలో ఆయాసం అన్పించింది. అంతగా పట్టించుకోలేదు. ఆ రాత్రి ఎక్కువయ్యింది. మర్నాడు అదే డాక్టరు దగ్గరకు వెళ్ళాను. మందులిచ్చేడు. వాడేను. వారం వాడినా తగ్గలేదు. కొంచెం ఎక్కువయ్యింది. తల తిరగడం ఒళ్ళు విసరడం. కళ్ళు ఉబ్బడం. లోపలేదో అలజడిగా, అస్తమానూ చెమటలు పోయడం. అన్నీ చెప్పేను.

అప్పుడు స్పెషలిస్టుకి రిఫర్ చేశారు. వెళ్ళి కలిశాను. ముందుగా ఏభైవసూలు చేశారు బయట. కార్డొకటి ఇచ్చారు. ఎప్పుడూ లేంది ఈసారి టెన్షను ఫీలయ్యాను. దానికి తోడు లోపలకు వెళ్ళడానికి గంటన్నర పట్టింది.

ఆ డాక్టరు మా ఊరుకి పెద్దడాక్టరని పేరు. అతన్నదే మొదటిసారి చూడ్డం. చాలా ప్రశాంతంగా ఉన్నాడు. నీట్‌గా ఉన్నాడు. కళ్ళల్లో అనుభవం కన్పిస్తుంది. కూర్చోవడంలో ధీమా కన్పిస్తుంది.

రోగలక్షణాలు అడిగేడు. అతని కంఠం బావుంది. మెత్తగా అన్నీ చెప్పేను. తల పంకిస్తూ విని నా అలవాట్లు అడిగేడు. శాఖాహారులా, మాసంసాహారులా వేపుళ్ళు తింటారా. వ్యాయామం చేస్తారా. మీరు చేసే ఉద్యోగం ఏమిటి. ఎప్పుడు నిద్రపోతారు. నిద్రలేస్తారు. అని చాలా అడిగాడు. ఆఖర్న...

"సిగరెట్లు కాలుస్తారా?" అని అడిగాడు.


"..............."

"ఆల్కహాలు త్రాగేవారా?"

"..............."

"డాక్టరు దగ్గర ఏమీ దాచగూడదు. మీరు చెప్పినవన్నీ రోగలక్షణాలు కాదు. మీ అలవాట్లు చెప్తే మీరు చెప్పిన రోగలక్షణాల్లో కొన్నింటిని పరిశీలించాలి."

పెదవి విప్పి చెప్పేను. సిగరెట్లు విషయం. అక్కడే ఆగిపోయాడు డాక్టరు. ఎన్నాళ్ళనుండి ఎన్నేసి సిగరెట్లు... లాంటి ప్రశ్నలు అడిగాడు.




ఒక ప్రముఖ రాజకీయనాయకుడు విలేఖరుల సమావేశంలో సుదీర్ఘంగా సుత్తివేస్తున్నాడు.

"ఇకమీదట అవినీతి పరులకు, నేరగాళ్ళకు, గూండాలకు మా పార్టీ టిక్కెట్లు ఇవ్వం" వెంటనే ఒక కొంటె విలేకరి లేచి...

"అయితే ఈసారి మీ పార్టీ ఎన్నికలలో నిలబడదన్నమాట" అన్నాడు.

అతనేం అన్నాడో అర్థంకాక అవాక్కయిపోయాడు పాపం ఆ రాజకీయనాయకుడు.

డి. సహదేవరావు
గాదివారివీధి, బెర్హంపూర్.

దాచడానికి వీల్లేకపోయింది. దాచాలనీ అన్పించలేదెందుకో. కడుపులోనో, గుండెల్లోనో బరువుగా ఉన్న ఫీలింగ్. అది నన్నేమీ దాచనీయడం లేదు. అన్నీ చెప్పేశాను.

చాలా టెస్టులు రాసేడు. చేసేడు. అవన్నీ అయ్యేసరికి ఒకరోజుసెలవు, అయిదొందల బిల్లూ అయ్యాయి. అంతటితో అయిపోతుందనుకున్నాను.

'మందులు రాస్తాను. జాగ్రత్తగా వాడండి. సిగరెట్లు ఎట్టిపరిస్థితుల్లోనూ కాల్చకండి. ఆందోళన చెందకండి. మందులైపోయాక మళ్ళీ రండి. టెస్టులు చేసి మందులు మారుస్తాను అవసరమైతే. లాంగ్‌టెర్మ్ ట్రీట్‌మెంట్ చేయ్యాలి."

నేను డాక్టరు ముఖం వైపే చూస్తున్నాను. సీరియస్‌గానే అన్నాడు. సినిమాల్లో డాక్టర్లు గుర్తొచ్చేరు.

బయటకొచ్చేను. మందుల షాపుకెళ్లాను. ఎంతవుతుంది అని అడిగేను. చెప్పేడు. నా జేబులో అంత డబ్బులేదు. అందుకే సగం ఇమ్మన్నాను.

ఐదు రోజులు వాడేను. మందులైపోయాయి. ఆయాసం తగ్గింది లోపలేదో బరువుగా ఉన్న ఫీలింగ్. ఇప్పుడు లేదు. అలజడిగా కూడాలేదు. ఎప్పటిలా అయిపోయాను. అందుకే మిగతా అయిదురోజులూ మందులు వాడలేదు. కొనలేనుకూడా. మళ్ళీ డాక్టరు దగ్గరకూ వెళ్ళలేదు.

డాక్టరు చెప్పినట్లు సిగరెట్లు మానేస్తే మంచిదెమో అనుకున్నాను. కానీ మానలేదు. మానలేక పోయానంటే నిజం చెప్పినట్లవుతుంది. సిగరెట్లు కాలుస్తున్నా నాకు మామూలుగానే ఉండడంతో నేనిక ఆ విషయాలన్నీ మరచిపోయాను.

ముందురోజే తెలిసిందా విషయం. అందుకే ముందుగా ఆఫీసుకెళ్ళాను. ఆరోజు ఆఫీసులో ఇన్‌స్పెక్షను. పెండింగ్ వర్క్ చేయడంలో మునిగిపోయాను. వర్క్‌స్పీడుగా అవుతోంది. సిగరెట్టు మీద సిగరెట్టు అయిపోతోంది. ఉదయం లేచి ఒక్క టీ మాత్రమే త్రాగాను. సిగరెట్టుంటే చాలు కడుపు నిండిపోతుంది.

ఓ చేతిలో సిగెట్టు. ఓ చేతిలో పెన్ను. సిగరెట్టు కాల్తోంది. పెన్ను కదుల్తోంది. పనిలో నిమగ్నమైపోయి ఓ యంత్రంలా ఉన్నాను. సరిగ్గా అలాంటి సమయంలో...

సన్నగా నొప్పి గుండెను గుండెసూదితో గుచ్చుతున్నట్టు. ఊపిరి అందనట్టు. గుండెనుండి ఛాతీ అంతా. క్రమంగా వీపు భాగంలోకి భుజాల మధ్యకు ప్రాకింది. ఆ బాధను భరించలేకపోయాను. విలవిల్లాడిపోయాను. అప్పటికప్పుడే విపరీతంగా చెమటలు పట్టేశాయి. గుండె బరువెక్కిపోతోంది.

కుడిచేతిలో పెన్ను, ఎడమచేతిలో సిగరెట్టు ఎప్పుడొదిలేసానో తెలీదు. రెండు చేతుల్తో ఛాతీ ఎడమ భాగాన్ని గట్టిగా పట్టుకున్నాను. గుండెలకేసి చేతుల్ని

అదుముకున్నాను. నొప్పి ఏ మాత్రం తగ్గలేదు.

అప్పటికే నన్ను కొందరు గమనించేరు. చుట్టూ మూగారు. ఏమయ్యిందని ఆదుర్దాగా అడిగారు. మాట్లాడలేకపోయాను. ఏమయ్యిందో చెప్పలేకపోయాను వెంటనే.

"గుం...డె...ల్లో...నొప్పి..." అతికష్టం మీద అనగలిగాను.

నాకు స్పృహ తప్పిపోతున్నట్లుంది. కానీ అన్నీ తెలుస్తూనే ఉన్నాయి. అందరూ అటూ ఇటూ పరుగెత్తారు అం బులెన్స్ వచ్చింది. నన్నందులో చేర్చారు. ఆసుపత్రికి వెళ్ళాక డాక్టరేదో ఇంజక్షనిచ్చారు.

తెలివొచ్చేసరికి కాస్త తేలిగ్గా ఉంది. అప్పటికె మా వాళ్ళు ఆసుపత్రిలో ఉన్నారు. అప్పటివరకూ వాళ్ళెంతో ఆందోళన పడినట్లుగా కన్పించారు.

ఆఫీస్ స్టాఫ్ చాలా సాయం చేశారు. చాలా కష్టపడ్డారు. నా ప్రక్క సీటాయనైతే మరీను. ఆఫీసలో లాగే నా ప్రక్కనే ఉంటున్నాడు. కాగితాలన్నీ చూస్తున్నాడు.

చాలా పరీక్షలు చేశారు. నేనింకా ఆసుపత్రిలోనే ఉండాలట. అమ్మ నాన్న ఊరినుండి వచ్చారు. ఉబికి వస్తున్నఏడుపుని ఆపుకుంటున్నట్లుగా ఉన్నారు.

నాలుగురోజుల తర్వాత డిశ్చార్జి చేశారు. నాకు చాలా ఆనందమన్పించింది. కానీ గుండె ఇంకా బరువుగా ఉన్నట్లన్పించింది. అదే చెప్పాను ఇంటికొచ్చిన ప్రక్క సీటాయన్తో.

"వర్రీ కాకకండి. మన డాక్టర్ గారి ఫ్రెండు హైదరాబాద్‌లో ఉన్నారట. ఆయనకు దిఫర్ చేశారు. ఏం ఫర్వాలేదు. సాధారణమైన ఆపరేషనే. ఈ రోజుల్లో ఈ ఆపరేషన్లు కామన్. ఆయన చాలా చేశారట. మంచి ఎక్స్‌పెర్ట్ టీమ్ ఉందట. ఆపరేషనైతే అంతా తగ్గిపోతుందట. ఏమీ భయపడక్కర్లేదు. మేమందరమూ లేమా. ప్రశాంతంగా ఉండండి..."

హతాశుడ్నవ్వడం అంటే మొదటిసారిగా అప్పుడే తెలిసింది!

ఆ రాత్రి తల దగ్గర కూర్చున్న శ్రీమతి బిగబెట్టుకుంటూ ఏడుస్తూ - "సిగరెట్లు మానమంటే మానలేదు. వాటివల్లే ఇంతవరకూ వచ్చిందని డాక్టరుగారు చీవాట్లేసారు" - అంది.

పాము పగబడుతుందన్నది నిజమో కాదో తెలీదు గానీ, సిగరెట్టు పొగ వెనక్కెళ్ళి పామై పడగవిప్పి కాటేస్తున్నట్లు జయదేవ్ వేసిన కార్టూన్ గుర్తొచ్చి సిగరెట్ పాముకన్నా ప్రమాదమని తెలిసింది.

నా గుండె నిండా నేను కాల్చిపారేసిన సిగరెట్టు పీకలు కూరుకుపోయిన భావన కలిగింది!

నా ప్రక్కసీటాయన వచ్చి ఆఫీసుకాగితాల మిద సంతకాలు తీసుకున్నాడు. మెడికల్ అసిస్టెన్స్ అడ్వాన్సకట. శ్రీమతి బంగారునగల అతనికందించింది.

నా కళ్ళల్లో భావాలు చదివాడో ఏమో - "ఇవన్నీ వెనక్కి వచ్చేస్తాయి ఒక సంవత్సరంలో. డోంట్ వర్రీ" - అన్నాడు.

చిన్నగా నవ్వాడు. ఆ నవ్వు నాకెందుకో నమ్మకాన్ని కలిగించింది. గుండె (?) ధైర్యాన్నిచ్చింది.

మర్నాడే హైదరాబాదు ప్రయాణం.

★ ★ ★

ఇంటికి తిరిగొచ్చేను. ఆరోగ్యంతో వచ్చేను. కొన్ని మందులు వాడాల్సి ఉంది. విశ్రాంతి ఇంకా తీసుకోవాల్సి ఉంది. ఆఫీసుకి అప్పుడే వెళ్ళగూడదు.

ఆఫీసు విషయాలు ప్రక్క సీటాయనే ఎక్కువగా చూసుకుంటున్నాడు హైదాబాద్‌లో ఆసుపత్రి ఆఫీసు వ్యవహారాలు కూడా అతనే చూసుకున్నాడు. అతని ఋణం తీర్చుకోలేనిది.

అలా అనుకుంటున్నప్పుడు అప్పుడెప్పుడో - అతని మీద పగతీర్చుకోవాలి - అనుకున్న విషయం గుర్తొచ్చింది. నా పెదాల మీదకు నవ్వొచ్చింది.

చాలా ఖర్చు అయ్యింది. ఆఫీసు చాలా వరకూ భరించింది. మిగతా ఖర్చులకి బంగారం సరిపోయింది. ఆయాసం లేదు. దడలేదు. నొప్పిలేదు. ఒక్క 'స్కార్' తప్ప.

ఉదయం సాయంత్రం నెమ్మదిగా, కొద్దిగా నడవాలి. కడుపునిండుగా తినగూడదు. కొవ్వు పదార్థాలు తినగూడదు. కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుకోవాలి.

"ఎక్కువగా దేనిగురంచీ ఆలోచించగూడదు. ఆందోళన చెందగూడదు. ప్రశాంతంగా గడపాలి. సంతోషంగా ఉండాలి. మంచి వ్యాపకాలు పెట్టుకోవాలి. ఉల్లాసంగా జీవితాన్ని సాగించాలి. అన్నింటికంటే ముఖ్యంగా సిగరెట్టు జోలికి పోగూడదు. చివరి సిగరెట్టు కాల్చేసాననుకోవాలి గానీ కాల్చాలి అనుకోగూడదు. అసలు సిగరెట్టన్నది ఒకటున్నది అన్నది మరచిపోవాలి. 'లిక్కర్' లాగే సిగరెట్టునీ నిషేధించారని అనుకోవాలి" - ఇదీ వచ్చేముందు డాక్టరిచ్చిన సలహాలు.


ఒకప్పుడు ఎంత చెప్పినా సిగరెట్టు మాని ఉండక పోవచ్చు. ఇంత జరిగాక కూడా నేను మళ్ళీ సిగరెట్టు కాలుస్తానా?

రోజూ నడుస్తున్నాను. ఉదయం కాసేపు. సాయంత్రం కాసేపు. రోజూ ఒకేవైపుకి వెళ్తే బోరు కొడుతుంది. అందుకే ఈరోజు సాయంత్రం కాస్తదూరమే అయినా మునిసిపల్ పార్కు వరకూ వెళ్ళాను.

సూర్యుడు పశ్చిమ దిక్కుకి వాలిపోతున్నాడు. ఇంకా చీకి పడలేదు. పార్కులోకి వెళ్ళి ఓ సిమెంటు బెంచీ దగ్గర ఆగాను. జేబు రుమాల్తో ముఖానికి పట్టిన చెమట తుడుచుకున్నాను. తర్వాత కూర్చున్నాను. సాయంత్రంపుగాలి. చల్లగా వీస్తోంది. కాసేపటికి చెమట తడి ఆరిపోయింది. సిమెంటు బెంచీకి జారగిలబడి కూర్చుంటే ప్రాణం తేలిగ్గా ఉంది. వీస్తున్న గాలి పరిమళంగా ఉంది.

నేనెప్పుడూ ఈ పార్కులోకి రాలేదు. ఏ పార్కులోకీ వెళ్ళికాసేపు కూర్చోలేదు. ఉదయం, సాయంత్రాల్లో ఇంతటి ఆనందం ఉందని నేను నడవడం మొదలుపెట్టిన ఈ కొద్ది రోజుల్లోనే తెలిసింది.

ఇప్పుడు నాకిది పునర్జన్మ లాగుంది. ఈ జీవితమే బాగుంది. ఈ జీవితం అంటే ఇలా ఉండాలి అన్నట్లుగా ఉంది. విసుగులేదు. చిరాకులేదు. టెన్షన్‌లేదు. ఎంతో




వై. సంతోష్, హెచ్.నం. 3-6-62, కొమడుపేట, పంచయతి చింట, కోరుట్ల (పోస్ట్), కరీంనగర్ జిల్లా.

ప్రశాంతంగా ఉంది.

అలా ఏవో అనుకుంటున్నాను. నాలో నేనే.

అంతలో. వీస్తున్న గాలి పరిమళంలో ఏదో తేడా వచ్చినట్టుంది. పరిమళం స్థానే ఏదో వాసన వస్తోంది. ఈ క్రొత్త జన్మకి ముందు బాగా తెలిసిన పొగవాసన. అదే. సిగరెట్టు పొగవాసన నా ముక్కుపుటాలకు చేరింది.

ప్రక్కకు తిరిగి చూశాను. సిమెంటుబెంచీకి ఆ చివర ఒకతను సిగరెట్టు కాలుస్తున్నాడు. అందులో ఆనందాన్ని ఆస్వాదిస్తున్నాడు.

పది సెకన్లవుతుందేమో. నాలో ఏదో అలజడి మొదలయ్యింది. నా రక్తం ప్రశాంతంగా ప్రవహిస్తూ ఒక్కసారి ఆగివేగాన్ని పెంచుకున్నట్లన్పించింది.

నా ఆలోచనలన్నీ ఆగిపోయాయి. అవెటో వెళ్ళిపోతున్నాయి. నా చేయి జేబు వైపుకి. నా దృష్టి పాన్‌షాపు వైపుకి.

పార్కుబయట ఉన్న పాన్‌షాపు కన్పిస్తోంది. నా కాళ్ళు అటువైపుకి వెళ్ళడానికి సిద్ధం అయ్యాయి. నా ప్రమేయం లేకుండానే లేచి నడుస్తున్నాను.

అంతలో...

"నేనే క్షణమూ విశ్రాంతి నెరుగలేదు.నీకు ఎటువంటి అసౌకర్యాన్నీ కలిగించలేదు. కాగా ఎంతో ఇబ్బంది పెట్టేవు. కంగారు పెట్టేవు. పొగతో ఊపిరాడనివ్వలేదు. శాయశక్తులా ప్రయత్నించేను నీ సుఖం కోసం. కానీ నువ్వు పట్టించుకోలేదు. చివరకు చెప్పక తప్పలేదు సహకరించలేదని. ఆఖరు నిముషంలో పట్టించుకున్నావు. అందుకు కారణం నీ వాళ్ళు. నీ శ్రేయోభిలాషులు. ఎలాగైతేనేం నా ఊపిరి నిలిచింది. కలకాలం కదలాడే అవకాశం చిక్కింది. నన్నిలా ఉండనీ. ఇలాగే కదలాడనీ. నన్ను బ్రతికించు. నువ్వు బ్రతుకు."

కలవరపడిందేమో... గుండె గొంతుక విప్పింది. నా మనసుకి చెప్పింది. నా మెదడుకి కబురంపింది.

పార్కు గుమ్మం దాటేవాడినల్లా ఆగిపోయాను. వెనక్కి తిరిగి చూశాను.ఆ సిమెంటు బెంచీ మీద అతనింకా సిగరెట్టు కాలుస్తూనే ఉన్నాడు. పార్కునంతా పరికించి చూశాను. పార్కులో చాలామంది ఉన్నారు.

అందులో... కొందరు సిగరెట్టు పొగపీలుస్తున్నారు. కొందరు సిగరెట్టో, బీడియో, చుట్టో అంటించుకున్నారు. నా వయసు వాళ్ళు. నాకంటే పెద్దవాళ్ళు. ముసలాళ్ళు యువకులు - కాలుస్తూనే ఉన్నారు. పొగపీలుస్తూనే ఉన్నారు. బయటకు వదుల్తూనే ఉన్నారు.

నాలాంటి వాళ్ళు ఇప్పుడున్న పరిస్థితుల్లో సిగరెట్లు కాల్చారు. కాల్చలేరు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి మళ్ళీ కాల్చడం మొదలుపెట్టినా - ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంట్లో కాల్చలేరు.కారణం ఇంట్లో వాళ్ళు వాళ్ళచూపులు. వాళ్ళు కాల్చనివ్వరు.

కానీ... బయట మానసిక బలం వీగిపోయే పరిస్థితులు ఎదురైతే. ఆ పరిస్థితుల్లో కలిసి అడుగువేస్తే, కాళ్ళు సిగరెట్లు అమ్మేషాపు వైపుకి నడిస్తే, చేయి జేబులోకి వెళ్తే. మళ్ళీ సిగరెట్టు నోటికి చేరితే, నోరు, ముక్కు, గొంతుక, గుండె, ఊపిరితిత్తులు పొగమయమైతే... నికోటిన్ కలిసిన రక్తాన్ని చూసి గుండె నిట్టూరిస్తే...?

నాలాంటివాళ్ళ భవిష్యత్తేమిటి??

సినిమా హాళ్ళల్లోనూ, బస్సుల్లోనే కాదు. అన్నిచోట్లా కార్యాలయాల్లో. పబ్లిక్ ప్రదేశాల్లో. బహిరంగస్థలాల్లో, అన్నిచోట్లా... సిగరెట్టు వెలగడాన్ని ఆపాలి! సిగరెట్టు జీవితాల్ని కాల్చడం ఆగేది అప్పుడే!!!

కొరుకొండ సత్యానంద్
86-7-7, తిలక్ రోడ్,
రాజమండ్రి - 533 103.

కథ

# పేరులోనూ ఉంటుంది!

-ఆకెళ్ళ గిరిజ



అప్పారావు భార్య అచ్చాయమ్మ. ఇద్దరిదీ అన్యోన్య దాంపత్యం. అయితే వచ్చిన చిక్కల్లా అచ్చాయమ్మకి పని మనుషులు కుదరడం లేదు.

దాంతో అంట్లు తోము కోవడం, ఇంటిపనీ, వంటపనీ అన్నీ చేసుకుంటూ అప్పారావు ఆఫీసు వేళకి భోజనం వండి వడ్డించటం, అచ్చాయమ్మవల్ల కావడం లేదు.

దాంతో అప్పారావుకి ఆఫీసులో రోజూ లేటు మార్కు పడుతోంది. ఎన్నాళ్ళని లేటు మార్కులతో సతమతమవుతాడు అప్పారావు. అందుకని ఈ పనిమనిషిసమస్యకో పరిష్కారం కనుక్కోవాలనీ - అది భార్యవల్ల కాదనీ గ్రహించి తానే స్వయంగా రంగంలోకి దిగాడు.

ఫ్రెండ్స్ ఇళ్ళల్లో పనిచేసే వాళ్ళనీ, ఆ వీధిలో పని చేసే పనిమనుషుల్నీ అయిదారు మందిని తనే స్వయంగా ఇంటర్వ్యూచేసి వీళ్ళ సిఫార్సు ద్వారా ఓ కొత్త పని మనిషిని తేలిగ్గానే ఏర్పర్చుకున్నాడు.

నెలకి వంద రూపాయలు ఇచ్చేటట్లూ, అంట్లు తోమడం, ఇల్లు ఊడ్చడం, బట్టలు ఉతకడం చేయాలనీ - అన్నీ తనే పుర మాయించేశాడు.

భార్య అచ్చాయమ్మ ఎంతో సంతోషించింది అన్ని విధాలా తనకు తగ్గ పనిమనిషి దొరికినందుకు. కొత్త పని మనిషి డ్యూటీలో జాయిన్ అయింది.

"పనికూడా శుభ్రంగా చేస్తోందండి! పొద్దున్నే ఆరు గంటలకల్లా వచ్చి తనే నిద్రలేపుతోంది. ఇప్పుడు నిజంగా వంటచేసి నట్టు కూడా లేదు." అంటూ ఎంతో రిలీఫ్ మొహంలో కనబడుతుండగా చెప్పింది అచ్చాయమ్మ.

అప్పారావు ఆనందానికి అవధుల్లేవు. అయితే అప్పారావు ఆనందం ఎంతోకాలం నిలవ లేదు.

ఓ రోజు ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి అచ్చాయమ్మ పెద్ద గొడవచేసేసింది.

"ఏమైనా సరే - ఈ పనిమినిషి నా కొద్దు. మానిపించేయండి!" అంటూ.

"ఇంతకీ విషయం ఏమిటీ?" చిరాగ్గా అడిగాడు అప్పారావు.

"దాన్ని ఏం ఇంటర్వ్యూ చేశారు మీరు? దాని పేరు సినీస్టార్‌లా సరోజట. సరోజ...నా పేరేమో అచ్చాయమ్మా! వీధిలో వాళ్ళందరి దగ్గరా నాకు తల వంపులుగా ఉంది. దాన్ని నేనెంత మాత్రం ఇక సహించను" రోషంగా ముక్కుపుటా ఎగరేసింది అచ్చాయమ్మ. అంతే!! అప్పారావు కళ్ళు తేలేశాడు.

★

ఆకెళ్ళ గిరిజ
21-138-2, ఫ్లాట్ నం.41
ఉత్తమ్‌నగర్, I క్రాస్,
హైదరాబాద్-47.